# పికప్ కోసం ఏ బండి తీస్కోవాలి?

మెకానిక్‌గురూ

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org



150సీసీ-200సీసీ విభాగంలో చాలారకాల మోటార్‌సైకిళ్లు అందుబాటులో ఉన్నాయి. మంచి పికప్‌తోపాటు ఎక్కువ మైలేజీ కోరుకుంటే 150సీసీ/160సీసీ బండిని ఎంచుకొమ్మని చెబుతాను. ఈ విభాగంలో వేగం, మంచి మైలేజీనిస్తూ అత్యధికంగా అమ్ముడవుతున్న బైక్ బజాజ్ పల్సర్ 150. హోండా యూనికార్న్ 150సీసీ/160సీసీ కూడా నమ్మకమైంది. మైలేజీ విషయంలో కొంచెం రాజీ పడతాను స్టైలిష్ డిజైన్ కావాలనుకుంటే యమహా ఎఫ్‌జడ్ వీ3 ఎంచుకోవచ్చు. మంచి రైడింగ్ నాణ్యత కావాలంటే సుజుకీ జిక్సర్.. కాస్త ఖరీదెక్కువైనా ఫర్వాలేదు ఫీచర్లు బాగుండాలంటే యమహా ఆర్15 వీ3, కేటీఎం డ్యూక్ 125, టీవీఎస్ అపాచీ ఆర్‌టీఆర్ 200 ప్రయత్నించవచ్చు. ముఖ్యవిషయం ఏంటంటే మైలేజీ అనేది బండి కండీషన్, నడిపే తీరుపై కూడా ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలి.

- హర్షిన్ లాల్‌పేట్, ఆటోమొబైల్ నిపుణుడు

ప్రస్తుతం నా దగ్గర 100సీసీ మోటార్‌సైకిల్ ఉంది. దాన్ని అమ్మేసి మంచి పికప్ కోసం 150సీసీ-200సీసీ బైక్ తీసుకోవాలనుకుంటున్నాను. కానీ ఎక్కువ సీసీ ఉన్న బండి కొంటే మైలేజీ బాగా తగ్గుతుందని కొందరంటున్నారు. నిజమేనా? నా అవసరాలకు తగ్గట్టు ఏదైనా బైక్ సూచించండి.(ఇలాంటి సందేహాలు, సమస్యలు మీకూ ఉంటే రాసి పంపండి. నిపుణులతో సమాధానాలు ఇప్పిస్తాం)

- దీపక్, సికింద్రాబాద్